క్లుప్తంగా

కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



సుభాష్‌నగర్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని గోమతిభవన్ నార్త్ బ్లాక్‌లోగల మంత్రి కార్యాలయంలో బండి సంజయ్‌ను ఆయన కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్రంలో తెలంగాణ నుంచి ఇద్దరికి మంత్రి అవకాశం కల్పించినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్‌కు అవార్డు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్‌కు ఉత్తమ అవార్డులు వచ్చాయి భద్రాచలంలో ఇటీవల క్లబ్ కాన్ఫరెన్స్ 2023–24 అవార్డుల మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోటరీ అధ్యక్షులలో రెండవ ఉత్తమ అధ్యక్షులుగా జిల్లాకు చెందిన భూలోకం విజయ్‌కాంత్‌రావ్ ఎంపికయ్యారు. ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ బుషిరెడ్డి శంకర్‌రెడ్డి ఆయనకు అవార్డు అందజేశారు. అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్, నిజామాబాద్ రోటరీ క్లబ్ జెమ్స్ కార్యదర్శి బంగారి వీర బ్రహ్మ, ఆర్మూర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్వారీ గోపికృష్ణ, కార్యదర్శి తులసి, ప్రవీణ్ పవార్ పాల్గొన్నారు.

నగరంలో వైద్య శిబిరం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గౌతంనగర్ పద్మశాలి సంఘం భవనంలో ఆదివారం గౌతమి మహిళా వినియోగదారుల సంఘం, అంకం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు అంకం భానుప్రియ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. యాదగిరి, పెంటం దత్తాద్రి, సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు శోభ, వైద్యులు అంకం జగదీష్, అనుమల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆనంద్‌నగర్‌లో గల పద్మశాలి సంఘం తర్ప 25 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా భీమనాతి భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా వైద్యం ప్రకాష్, కోశాధికారిగా శిరిగని రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎంబరి గంగాధర్, కర్నాల సుధాకర్, జాయింట్ సెక్రటరీలుగా బాసం పండరి సాయినాథ్, ఆర్గనైజర్‌గా సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా భూమయ్య ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

బక్రీద్‌కు ముస్తాబైన ఈద్గా



నిజామాబాద్ రూరల్: ముస్లింలు నేడు నిర్వహించనున్న బక్రీద్ పండుగకు ఈద్గాలు ముస్తాబయ్యాయి. డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్ మండలంలోని ఈద్గాలను ముస్లింలు ముస్తాబు చేశారు. పండుగ సందర్భంగా సోమవారం వారు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం



సిరికొండ: రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌ను సిరికొండ మాజీ సర్పంచ్ చిట్యాల రవిశంకర్ సన్మానించారు. ఆదివారం తన స్వగ్రామం సిరికొండకు వచ్చిన తాహెర్‌ను మాజీ సర్పంచ్ కలిసి సన్మానం చేశారు. చైర్మన్‌గా నియమితులైనందుకు, బక్రీద్‌ను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పారిపల్లి గంగారెడ్డి, సంతోష్‌నాయక్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఆసిఫ్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌కు ఏర్పాట్లు పూర్తి

- నగరంలో కంట్రోల్‌రూం ఏర్పాటు
- ఆరు జోన్‌లకు ప్రత్యేక అధికారుల నియామకం

నిజామాబాద్‌నాగారం: నగరంలో బక్రీద్ పండుగ కోసం మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బక్రీద్ పండుగ విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిజామాబాద్ నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు మొట్టమొదటిసారిగా ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు నగరంలో ఆరు జోన్‌లకు ప్రత్యేక అధికారులను నియమించారు. కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేశారు.

శానిటేషన్ విషయంలో, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని అధికారులను ఆదేశించారు. మజీద్‌లకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 17 నుంచి 19 వరకు ప్రత్యేక అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు, సమస్యలు తెలుసుకోవడానికి నగరంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08462–221001 కూడా ఏర్పాటు చేశారని తెలిపారు.

జోన్	అధికారి పేరు	హోదా	ఫోన్ నెంబరు
1	శంకర్	అడిషనల్ కమిషనర్ (ప్రత్యేక అధికారి)	7815957048
	వాసుదేవారెడ్డి	డీఈ	7815957052
	రవీ	ఏఈ	7815957090
	ప్రభుదాస్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	8555062383
	అనుపమ	టీపీఎస్	7075033476
	సుదర్శన్	ఎస్సై	8555059601
జోన్–2	కరుణాకర్	టీపీఓ (ప్రత్యేక అధికారి)	7815957073
	ఆనంద్‌సాగర్	డీఈ	7815957050
	సాల్మన్‌మోహినోద్దీన్	ఏఈ	9110739669
	నటరాజ్‌గౌడ్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	7815957095
	రాజేంద్రప్రసాద్	టీపీఎస్	7815957074
	చంద్రశేఖర్	ఎస్సై	9676178879
జోన్–3	సత్యనారాయణ	టీపీవో	8309200026
	ఆనంద్‌సాగర్	డీఈ	7815957050
	ఇనాయత్‌అలీ	ఏఈ	7815957053
	శ్రీకాంత్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	9550023324
	వెంకటేష్	టీపీఎస్	7815957078
	గోపి	ఎస్సై	9989222557
జోన్–4ఏ	మురళిమోహన్	ఈఈ	9705710924
4బి	రాజ్‌కుమార్	డీఈ	7815957056
	పల్లవి	ఏఈ	7815957058
	ప్రశాంత్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	7396633773
	సునీల్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	9618210052
	నర్సింహులు	ఎస్సై	.....
	రాజేశ్వర్	ఎస్సై	.....
జోన్–5	సాజిత్‌అలీ	ఎంహెచ్‌వో	7815957083
	ముస్తాక్‌హైమాద్	డీఈ	7815957051
	యాకుబ్‌అలీ	ఏఈ	7815957057
	మహిపాల్	శానిటేషన్ ఇన్‌స్పెక్టర్	9010155505
	ప్రవీణ్	టీపీఎస్	7815957076
	రజాక్	ఎస్సై	9059397830

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోందని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, బుర్రి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించిన వ్యవసాయకార్మిక సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధి హామీతో వ్యవసాయం లేని కూలీలకి వంద రోజుల పని విధానాన్ని తీసుకురాగా, ప్రస్తుతం అనేక ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. కూలీ చేసిన పనులకు ఇంత వరకు బిల్లులు రాలేవన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కూలీలకు మాత్రం కూలీ రేట్లు పెరగడం లేదన్నారు. 100 రోజులకు బదులు 200 రోజులు పనిదినాలు పెంచాలని తెలిపారు. ప్రతి కూలీకి రూ.600 అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23, 24 తేదీలలో జనార్దన్ గార్డెన్‌లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం కమిటీ వేశామన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ, టీపీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సంఘ ప్రతినిధులు పెద్ది వెంకట్రాములు, ఏషాల గంగాధర్, పల్లపు వెంకటేష్, ఇడగొట్టి సాయిలు, పెద్ది సూరి, శశికళ, గోశం లక్ష్మి, నర్ర శంకర్, చంద్రకాంత్, నాగుల గోవర్ధన్, బోండ్ల లక్ష్మీ నరసయ్య, రాజేశ్వరి, నర్ర కల, సాయిలు, శీను, దూపల్లి సాయిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



అర్వింద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: ఆర్మూర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కోరారు. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలో ఎంపీ అర్వింద్‌ను కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారిద్దరూ ఎన్నికల సరళి, అభివృద్ధి నిధుల గురించి మాట్లాడుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మడలం మచ్చర్ల గ్రామంలో ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించాలని స్థానిక కాంగ్రెస్ నాయకుడు జితేందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆయన ఆదివారం హైదరబాద్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛంతోపాటు వినతిపత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తిపోతల పనులకు నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా ఎత్తిపోతల పథకం పనులు పూర్తయితే మచ్చర్లతో పాటు నందిపేట మండలం ఖుద్వాన్‌పూర్, జోర్‌పూర్ గ్రామాలకు సాగు నీరు అందే అవకాశం ఉందన్నారు. పనులను త్వరగా ప్రారంభించేలా చూడాలని మంత్రిని ఆయన కోరారు. పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

బోధన్: తమ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు, ప్రజలు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌గౌడ్, నూర్జహాన్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రయివేట్ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన సీఐటీయూ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం ముగిశాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు, యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు సంఘటిత పోరాటాలు చేయడం తప్ప మరో మార్గం లేదని, పోరాటాలకు కార్మికులను సంసిద్ధం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రతినిధులు వంగూరు రాములు, ఎండీ అబ్బాస్, ఎస్వీ రమా, రమేష్ బాబు, జంగం గంగాధర్, నన్నేసాబ్, వివిధ రంగాల కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రొండ్ల నరేందర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లోని రాజేశ్వరాలయంలో వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆదివారం భూమి పూజచేశారు. రూ. 30 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను వీడీసీ ప్రతినిధులు ప్రతిపాదించి, ప్రారంభించారు. బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ సరిన్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మన్, వీడీసీ సభ్యులు శ్రీనివాస్, గంగాధర్, బ్రహ్మయ్య,లింగారెడ్డి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



బాల్కొండ: ముప్కాల్‌లో నిర్మిస్తున్న శు[illegible]క్రవారం అ[illegible]మ్మవారి ఆల[illegible]య నిర్మాణం కోసం గ్రామ మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మాదండి సువర్ణ దంపతులు రూ. 11,116ను ఆదివారం విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ ప్రజావాణి

నిజామాబాద్ రూరల్: డిచ్‌పల్లి మండల విద్యుత్ వినియోగదారులకు సోమవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ప్రతి సెక్షన్, సబ్–డివిజన్, ఈఆర్‌వో, డివిజన్ కార్యలయాల్లో విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు డిచ్‌పల్లి డివిజన్ ఇంజనీర్ ఉత్తమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు ఉన్న వినియోగదారులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలన్నారు.

మోపాల్: మోపాల్ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు కోసం మిషన్ తాడెం సబ్‌స్టేషన్‌లో సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ బాబా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలుంటే ప్రజావాణి కార్యక్రమంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

సర్టిఫికెట్ల అందజేత



నిజామాబాద్‌నాగారం: ఎలక్ట్రీషియన్ వైర్‌మెన్ పరీక్షల్లో పలువురు విద్యార్థులు ఇటీవల ఉత్తీర్ణత సాధించారు. ఈసందర్భంగా నగరంలోని ఎల్లమ్మగుట్టలో ఆదివారం ఎలక్ట్రికల్ లైసెన్స్‌డ్ వైర్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు వైశాక్షి హనుమంతురావు ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

విద్యుత్‌శాఖ ఎస్ఈకి వినతి




నిజామాబాద్‌నాగారం: మీ సేవా కేంద్రాల్లో వైరింగ్ సర్టిఫికెట్, మీటర్ పేరు మార్పిడి, పాత ఉమ్మడి కుటుంబ సభ్యుల పేరు మార్పిడి కోసం దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని మీ సేవా అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈమేరకు వారు విద్యుత్‌శాఖ ఎస్ఈ రవీందర్‌కు విన్నవించారు. కొత్త మీటర్, వైరింగ్ సర్టిఫికేట్‌ల విషయంలో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

బాల్కొండ: కబడ్డీ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని కబడ్డీ జిల్లా అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. కబడ్డీ క్రీడాకారుల కోసం అసోషియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం పలు తీర్మాణాలు చేశారు. సంఘ అధ్యక్షుడు లింగయ్య, సభ్యులు రాజుకుమార్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



బాల్కొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో స్థానిక యువజన సంఘుల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం విజేత జట్టు నాంగపేట్‌కు, ద్వితీయ స్థానం సాధించిన మెండోరా జట్టు, తృతీయ స్థానం సాధించిన పోచంపాడ్ జట్టుకు కప్‌లను అందజేశారు. నాయకులు ముత్యంరెడ్డి, ముత్తెన్న, మహేందర్, ముత్యంరెడ్డి, అమీన్, తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు ప్రారంభం



కంజర్‌లో వరి నాట్లు వేస్తున్న కూలీలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్‌తోపాటు పలు గ్రామాల్లో వానాకాలం సీజన్‌కు సంబంధించి వరి నాట్లు ప్రారంభమయ్యాయి. బోరుబావుల కింద ఇప్పటికే వరి నార్లు పోసి నారుమళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. చాలా గ్రామాల్లో వరి నాట్లు మొదలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎక్కువమంది రైతులు సన్నరకాలు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. చెరువులు, కుంటలు, కెనాల్ కింద ఆయకట్టు రైతులు మాత్రం వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాకు నేడు, రేపు వర్షసూచన ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. వర్షాల కోసం జిల్లా రైతాంగం ఎదురుచూస్తోంది.

ఆధ్యాత్మికం

నేడు గోరక్ష హోమం

ఖలీల్‌వాడి: నాగారం నందిగుట్టలోని పంచముఖి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గోరక్షణ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

ఘనంగా బోనాల పండుగ

మోపాల్: మండలంలోని సిర్‌పూర్‌లో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వీడీసీ ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద వెంకట్, బొడ్డు రెంజర్ల నగేష్, గంగారెడ్డి, రాజు, బొడ్డు రఘు, ఎర్రన్న, సాయిరెడ్డి, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, పిట్ల రవి పాల్గొన్నారు.



సిర్‌పూర్‌లో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఘనంగా ఊర పండగ

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊర పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కౌన్సిలర్ ఆకుల రాము, వీడీసీ సభ్యులు లక్ష్మణ్, రవి, సాజీద్, శ్రీనివాస్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

వేల్పూర్: మండలంలోని పడగల్‌లో ఆదివారం స్థానిక వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. పవిత్ర గోదావరి నీటిని తీసుకువచ్చి గంగపుత్రుల వల గొడుగుతో గ్రామ పొలిమేర నుంచి డప్పువాయిద్యాలతో ఊరేగించారు. గోదావరి నీటితో గ్రామంలోని గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిపించాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.

పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో పంచాయతీ నిధుల దుర్వినియోగం, అక్రమ లేఅవుట్‌లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. ముప్కాల్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేరుల ససమావేశంలో ఆయన మాట్లాడారు. ముప్కాల్ గ్రామంలో ఖాళీ స్థలాలకు ఇళ్ల నంబరు కేటాయించడంతో, అక్రమ లే–అవుట్‌లను ప్రోత్సహించడంతో ఇటీవల పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ సస్పెండ్ చేశారన్నారు. అలాగే జీపీ నిధుల దుర్వినియోగంపై కూడ పూర్తిస్థాయి విచారణ చేపట్టాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,800	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	67,155		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	25	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	50	80
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	80	100
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	120
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50. 01.45. 4.40.7.35.10.30
స్క్రీన్-2	హరోంహర(తెలుగు)-1.40 .7.30.10.30 నీ దారే నీ కథ(తెలుగు)- 4.45
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.40.4.45. 10.40 - ఇంద్రనీ(తెలుగు)-1.30 మ్యూజిక్ షాప్ మూర్తి(తెలుగు)-7.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హరోంహర(తెలుగు)-10.45.7.25. 10.40 ఇన్‌సైడ్-2(3డీ ఇంగ్లీష్) -2.00 మహారాజా(తెలుగు)-4.20
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.25 5.00 మనమే(తెలుగు)-1.45.7.20. 10.35
స్క్రీన్-3	మహారాజా(తెలుగు)-10.45 10.40 మ్యూజిక్‌షాప్ మూర్తి (తెలుగు)- 1.50 హరోంహర(తెలుగు)-4.40 నీ దారే నీ కథ(తెలుగు) -7.55
స్క్రీన్ -4	చందు చాంపియన్(హిందీ)-10.15.1.25.7.20.10.30 ముంజె (హిందీ)- 4.35
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్(హిందీ)
విజయ్	హరోంహర(తెలుగు)